01ATP01_01ATP01.qxd 01-02-2025 PM 10:53 Page 1






# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 02 ఫిబ్రవరి 2025 పేజీలు : 04


## గురుకుల పాఠశాల విద్యార్థులను సొంత పిల్లల్లా చూసుకోవాలి మంత్రి సవిత

- పాఠశాల మరమ్మతులకు రూ. 60 లక్షలు సొంత నిధులు అందించిన మంత్రి



భవనాల మరమ్మత్తుల పనులకు శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి సవిత



పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటుతున్న మంత్రి సవిత

**పెనుకొండ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

గురుకుల పాఠశాలలోని విద్యార్థులను తమ సొంత పిల్లలకు చూసుకోవాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ జౌళీ చేనేత శాఖ మంత్రి సంజీవరెడ్డి గారి సవిత హితవు చెప్పారు. శనివారం పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల భవనాల మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేసిన తదనంతరం ఆమెమాట్లాడారు. వారి తల్లిదండ్రుల ఆర్థిక ఇబ్బందుల వల్ల గురుకుల పాఠశాలలో పిల్లలను చేర్పించి ఉంటారన్నారు అలాంటి పిల్లలను ఉపాధ్యాయులు సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి సంరక్షించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి సారించిందని గురుకుల పాఠశాలల అభివృద్ధికై కోట్లా ధి రూపాయలు ఖర్చు చేస్తున్నది అన్నారు. అయినాప్పటికీ ప్రభుత్వం ద్వారా నిధులు తెప్పించేందుకు కొంత సమయం పడుతుందన్నారు, అయితే పాఠశాల దుస్థితిని చూసి తన మనసు చలించిందని అందువల్ల సొంత నిధులతో మరమ్మత్తులు చేపట్టాలని భావించి, దాదాపు 60 లక్షల రూపాయలు అందించనున్నారు. తదనంతరం అమె సిబ్బందితో కలిసి పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. కార్యక్రమాలలో తెలుగుదేశం పార్టీ పట్టణ కన్వీనర్ శ్రీరామ్ యాదవ్ త్రివేంద్ర నారాయణస్వామి చంద్రకాంతమ్మ పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఒక వైపు సంక్షేమం, మరొక వైపు అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నాం

- పాల్తూరు గ్రామంలో త్రాగు నీటి అవసరానికి 24 గంటల విద్యుత్ సరఫరా
- ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో
- రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్



పెన్షన్లు పంపిణీ చేస్తున్న మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



వ్యవసాయ విద్యుత్తు 25 కే. వి ట్రాన్స్ ఫారంను ప్రారంభిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

**విడపనకల్లు, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని తమ కూటమి ప్రభుత్వం ఒక వైపు సంక్షేమం, మరొక వైపు అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తోందని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని పాల్తూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌తో కలిసి రాష్ట్ర మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. గ్రామంలో లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరుపేదలను ఆదుకోవాలనే ఉద్దేశంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా ప్రతి నెల ఒకటో తారీఖున 4,000 రూపాయలను ఇంటి వద్ద కే వెళ్లి అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇంకా రాబోయే కాలంలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ రైతులను ఆదుకునే ఇలాంటి కార్యక్రమాలు ప్రారంభించడం జరుగుతుందని తెలియజేస్తూ, ఒకవైపు సంక్షేమం, మరొక వైపు అభివృద్ధి సమ తూకంలో తీసుకెళ్లడం కేవలం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మాత్రమే సాధ్యమని తెలిపారు. ఈ ప్రభుత్వంలో పింఛన్ మూడు నెలలు పాటు ఎవరికైనా రాకున్నా, వారికి ఒకేసారి మూడు నెలల పెన్షన్ ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు.

ఈ సందర్భంగా పాల్తూరు గ్రామంలో త్రాగునీటి అవసరానికి సంబంధించి 9 గంటల వ్యవసాయ విద్యుత్తు 25 కే. వి ట్రాన్స్ ఫారంను 24 గంటలు పాటు నిరంతరం విద్యుత్ అందించే విధంగా మార్పు చేసి ట్రాన్స్‌ఫార్మర్లు ప్రారంభించడం జరిగింది. పాల్తూరు గ్రామంలో ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులకు మంత్రి ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్లను ఒకటవ తేదీనే వంద శాతం పంపిణీ చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా తాగు నీటి పంపు హౌస్ ఆవరణంలో మంత్రి, జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ వి. శ్రీనివాసులు రెడ్డి, ఎంపీడీఓ షకీలా బేగం, తహశీల్దార్ టి. కె. చంద్రశేఖర్, ట్రాన్స్‌కో అసిస్టెంట్ ఇంజనీర్ సత్యం, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల మండల, క్షేత్రస్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు, స్థానిక నాయకులు మండల కన్వీనర్ బిడి మారయ్య, కాలువ మారయ్య, గడ్డం మారయ్య , గంగన్న , రాజశేఖర్, సీనియర్ నాయకులు హనుమంతు, శ్రీనివాసులు , తెదేపా సర్పంచులు తిమ్మరాజు, తిప్పా రెడ్డి మాజీ ఎంపీటీసీ కుమార్ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు తమ అభిప్రాయం తెలియజేశారు.

## ఎకరాకు 5 క్వింటాళ్ల వరకు కంది కొనుగోళ్లు చేయండి

**వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి.**

**రాచానపల్లిలో కంది కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీత**

**2.5క్వింటాళ్ళు మాత్రమే కొంటున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన రైతులు**

**రైతులు దళారీల చేతుల్లో మోసపోవద్దు ఎమ్మెల్యే పరిటాల సునీత**




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత



సమావేశానికి హాజరైన రైతులు, టిడిపి నాయకులు కార్యకర్తలు



కందులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త**

కరవు ప్రాంతమైన ఉమ్మడి అనంతపురం జిల్లాలో రైతులు పండించిన కంది పంటను మొత్తం కొనుగోళ్లు చేయాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. అనంతపురం రూరల్ పరిధిలోని రాచనపల్లిలో కంది కొనుగోళ్లను అధికారులు, మండల స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రారంభించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో కందుల కొనుగోళ్లప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్, వ్యవసాయశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు కంది పంట విక్రయించడానికి వచ్చిన రైతులు, అధికారులతో ఆమె మాట్లాడారు. ఈసారి అకాల వర్షాలు, చలి ప్రభావం వెంటాడినా కంది పంటను పండించామని రైతులన్నారు. అయితే ఎకరాకు ఐదు క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చిందని.. కానీ ప్రభుత్వం కేవలం రెండున్నర క్వింటాళ్లు మాత్రమే కొనుగోళ్లు చేస్తోందన్నారు. దీనిపై ఎమ్మెల్యే సునీత వెంటనే స్పందించారు. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు ఫోన్ చేసికంది కొనుగోళ్లకుసంబంధించిన అంశాల గురించి మాట్లాడారు. కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లాలో ఈసారి వేరుశెనగ పంట కూడా దెబ్బతిందన్నారు. తీవ్ర ప్రతికూలపరిస్థితులున్నప్పటికీ కందిపంటనుపండించారన్నారు. ప్రభుత్వం కంది కొనుగోళ్ల పై హర్షం వ్యక్తం చేసినప్పటికీ.. పూర్తిస్థాయిలో పంట కొనుగోలు చేయకపోతే. తాము ఎక్కడికి వెళ్లి అమ్ముకోవాలన్న ఆవేదన వారిలో ఉందన్నారు. అందుకే ప్రభుత్వం ఎకరాకు ఐదు క్వింటాళ్ల చొప్పున కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి అచ్చెన్నాయుడు సానుకూలంగా స్పందించారు. ఉన్నతాధికారులు, ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి.. పూర్తి స్థాయిలో కొనుగోలు చేసేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. వ్యవసాయశాఖ మంత్రి హామీ ఇచ్చారని.. త్వరలోనే సానుకూలమైన నిర్ణయం ఉంటుందన్నారు. అధికారులు కూడాదీనిపై ప్రభుత్వానికి నివేదించాలన్నారు. ప్రస్తుతం మార్కెట్ ధర కంటే వెయ్యి రూపాయలు ఎక్కువగా ప్రభుత్వం ఇస్తోందన్నారు. రైతులెవరూ దళారీల చేతిలో పడి మోసపోవద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణారెడ్డి, ఏవో శశికళ, ఏఈఓ మురళీకృష్ణ,మండల కన్వీనర్ సూర్యనారాయణ, మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి పాములాయి రఘు, రైతు సంఘం అధ్యక్షులు నారాయణస్వామి, సిండికేట్ నగర్ మాజీ ఎంపీటీసీ సర్దానప్ప, డీలర్లు పసల ఆదినారాయణ, కుళ్లాయి బాబు, నాయకులు బిల్లా నాగరాజు, పుత్త ఎర్రిస్వామి, బుల్లెట్ రఫీ, వీరేష్,పుత్త రాజా, పోసా వెంకట్, వెంకట్రాముడు, కురుబ సంఘం మండల అధ్యక్షులు బండి ఈశ్వరయ్య, అల్లిపీరా, కుమ్మర గోపాల్, బొజ్జయ్య, ఈశ్వర్ రెడ్డి, కుమ్మర ఓబుల పతి, చిన్నంపల్లి సర్పంచ్ శివశంకర్, మాజీ సర్పంచ్ కొండయ్య, కక్కలపల్లి మాజీ ఎంపిటిసి నారాయణస్వామి, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు నెరవేర్చే ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం

- మొదటి నెలలోనే నాలుగు కీలక హామీలు నెరవేర్చాం - పింఛన్ల పంపిణీలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి




పింఛన్లను పంపిణీ చేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

ఇచ్చిన హామీలు నెరవేర్చే ప్రభుత్వం ఇది అని.. ప్రతి పక్షాలు అనవసర రాద్ధాంతం మానేస్తే మంచిదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో పింఛన్ల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. నవోదయ కాలనీ అనంతపురం రూరల్ పంచాయితీ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీ, రాణి నగర్, రహమత్‌నగర్ కాలనీల్లో ఉదయం 7 గంటల నుంచే పింఛన్లు పంపిణీ చేస్తూ లబ్దిదారుల స్పందన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పింఛన్లు అందుకునే వారి కళ్లలో ఆనందం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. మా ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తొలి నెలలోనే కీలకమైన హామీలు నెరవేర్చమన్నారు. పింఛన్ల పెంపు, మెగా డిఎస్సీ, అన్న క్యాంటీన్లు, ల్యాండ్ డైటింగ్ యాక్ట్ రద్దు వంటి మామీలు నెరవేర్చామన్నారు. రానున్న రోజుల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీను నెరవేరుస్తామన్నారు. వైసీపీ అధికారంలో ఉండగా ఏం చేసిందో ప్రజలందకీ తెలుసుకున్నారు. వచ్చిన ఎన్నో 8 నెలల్లోనే జగన్‌రెడ్డి పెట్టిన అప్పులను భరిస్తూ ఓ వైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధిపై విమర్శలు చేయడం తగదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ పనితీరు ఏంటన్నది ఒక్క పింఛన్ దారులనడిగితే తెలుస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. సూపర్ సిక్స్‌లో మరోమూడు కీలక హామీలను నెరవేరుస్తామని దీనిపై ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టతనిచ్చారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునరెడ్డి, సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి బడ్జెట్లో పెద్దపీట : ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

- దేశ పురోభివృద్ధికి ఉపయోగపడే బడ్జెట్ మాజీ మంత్రి పల్లె

**పుట్టపర్తి టౌన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**




పేదల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. శనివారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో పోలవరం, అమరావతి రాజధాని నిర్మాణానికి విశాఖ స్టీల్ ప్లాంట్ కు నిధులు కేటాయించడం హర్షనియమన్నారు. ఏపీలో వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి 155 కోట్లు కేటాయించడం అభినందనీయమన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రైతాంగానికి 3 నుంచి 5 లక్షల వరకు రుణ పరిమితి పెంచడం సంతోషకరమన్నారు. అదేవిధంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ దేశ పురాభివృద్ధికి ఉపయోగపడే బడ్జెట్ ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు కు అదనపు సాయం చేయడానికి సవరించిన అంచనాలను కేంద్రం ఆమోదించడం శుభ పరిణామం అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించడం హర్షించదగ్గ విషయం అన్నారు. విమాన సౌకర్యం లేని కొండ ప్రాంతాల్లో, ఈశాన్య ప్రాంతాల్లో చిన్న విమానాశ్రయాలు,హెలిప్యాడ్లు నిర్మించే పథకం బడ్జెట్లో ప్రవేశపెట్టడం వల్ల ఎంతో ఉపయోగమన్నారు.

## భైరవాణితిప్ప కాలువ పనులు నేనే పూర్తి చేస్తా

- చేయనిపక్షంలో కళ్యాణదుర్గం ప్రజలకు క్షమాపణలు చెప్పి తప్పుకుంటా - గత వైసిపి పాలనలో గంప మట్టి కూడా తీయలేదు
- కళ్యాణదుర్గం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా - విద్యార్థుల కోసం బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

భైరవాణితిప్ప ప్రాజెక్టు కాలువ పనులు నేనే పూర్తి చేస్తా చేయని పక్షంలో కళ్యాణదుర్గం ప్రజలకు క్షమాపణలు చెప్పి తప్పుకుంటానని కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు అన్నారు. మండలంలోని ముద్దలాపురం గ్రామంలో మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న ఎమ్మెల్యే నూతన బస్సు సర్వీసును శనివారం ప్రారంభించారు అనంతరం వృద్ధులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్న నాపై వైసీపీ నాయకులు తలారి రంగయ్య బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఐదు సంవత్సరాలుగా ఎంపీగా ఉండి కళ్యాణదుర్గం వైపు కన్నెత్తి చూడండి తలారి రంగయ్యకు నన్ను విమర్శించే అర్హత లేదని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కళ్యాణదుర్గంలోని 114 చెరువులు బైరవనితిప్ప ప్రాజెక్టుకు కాలువల ద్వారా సాగునీరు అందించి తీరుతానని చేయని పక్షంలో నన్ను నమ్ముకొని ఓటు వేసి గెలిపించిన కళ్యాణదుర్గం ప్రజలకు క్షమాపణలు చెప్పి తప్పుకుంటానని అన్నారు. ముద్దలాపురం ప్రజల కష్టాలను తెలుసుకున్న ఎమ్మెల్యే రోడ్డు పనులకు గాను 10 లక్షలు కేటాయించారు గ్రామంలో ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంటును మంజూరు చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మండలంలోని ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కేంద్ర బడ్జెట్‌లో బీహార్‌కు ఒకలా..ఏపికి ఒకలానా..?

- బడ్జెట్‌లో నిధుల సాధనలో చంద్రబాబు వైఫల్యం
- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం సిటీ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



మాట్లడుతున్న వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత

కేంద్ర ప్రభుత్వంలో కీలకంగా ఉన్నప్పటికీ బీహార్‌కి ఒకలా, ఆంధ్రప్రదేశ్‌కు ఒకలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని, వైసీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపి అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌పై ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్రానికి జీవనాడిగా ఉన్న పోలవరం ప్రాజెక్టును 41.15 మీటర్ల వరకు నీరు నిలిపేలా నిర్మాణం చేయనున్నట్లు కేంద్రం స్పష్టం చేసినా కూటమి నాయకులు మాట్లాడక పోవడం దారుణమన్నారు. వ్యవసాయ రంగానికి ఊతమిచ్చేలా ఎలాంటి ప్రకటన చేయకపోవడం సరైంది కాదన్నారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వంలో ఏపి, బీహార్ ఎంపిలే కీలకమైనప్పటికీ బీహార్‌కు నిధులు కేటాయించి ఏపికి కేటాయించకపోవడం కూటమిలోని చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల వైఫల్యమన్నారు. నిధుల కేటాయింపులో వివక్షపై చంద్రబాబు, పవన్‌లు ఆత్మ పరిశీలన చేసుకోవాలని, బీహార్ తరహాలో నిధులు తేవడంలో కీలకంగా వ్యవహరించామని ఆయన సూచించారు.

## కలెక్టర్ చొరవ...హాస్టల్స్ విద్యార్థుల భద్రతపై నిఘా...!

**ఒక్కొ హాస్టల్‌కు నాలుగు చొప్పున సీసీ కెమెరాలు కేటాయింపు**

**ఇప్పటికే ఎస్సీ హాస్టల్స్‌లో ఏర్పాటు పూర్తి**

**ఎస్టీ,బీసీ హాస్టల్స్‌లో జరుగుతున్న పనులు**

**హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు**

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**




ఎస్సీ,ఎస్టీ, బీసీ హాస్టల్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు

ప్రభుత్వ హాస్టల్స్‌లో వసతి పొందుతున్న విద్యార్థుల భద్రతపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. అందుకోసం ప్రతి హాస్టల్‌కు నాలుగు చొప్పున సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి ప్రత్యేక నిధులు మంజూరు చేశారు. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు..

అనంతపురం జిల్లాలో 51 ఎస్సీ హాస్టల్స్‌లో 5242 మంది విద్యార్థులు, 5 ఎస్టీ హాస్టల్స్‌లో 552 మంది విద్యార్థులు, 55 బీసీ హాస్టల్స్‌లో 7720 మంది విద్యార్థులు వసతి పొందుతూ చదువుకుంటున్నారు. విద్యార్థుల సంక్షేమంతో పాటు భద్రత కోసం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. హాస్టల్స్ లో

మిగతా 4లో...

## ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ

డి.హీరేహాళ్. ఫిబ్రవరి 01 ప్రభాతవార్త:


అవ్వకు ఫించన్ అందిస్తున్న విఆర్ఓ, మైనార్టీ నాయకుడు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపటిన్టన ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు అర్హులకు ప్రభుత్వ ఫించన్లు పంపిణీ చేశారు. శనివారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలలో ప్రజాప్రతినిధులతో కలిసి విఆర్ఓ వరదరాజులు, సచివాలయ సిబ్బంది జ్యోతి వేకువజామున ఫించనున్ల అవ్వ, తాతలకు, వికలాంగులకు, వితంతువులకు ఫించన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మండల కేంద్రంలోని పేట, కోట, బయటపేట తదితర కాలనీలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ డైరెక్టర్ నాగళ్లిరాజు, తెదేపా నాయకులు నీలప్ప, కనిగిరి వన్నూరుస్వామి, మిత్రుడు మైనార్టీ నాయకుడు ఖాసీంపీరా తదితరులతో కలిసి ఫించన్ల పంపిణీ చేయడం జరిగింది. వేకువ జామునే ఫించన్ల పంపిణీతో అవ్వ, తాతలు ఆనందంగా, సంతోషపడుతూ ఫించన్ల పంపిణీ చేస్తున్న అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులను దీవించారు.


ఫించను పంపిణీ చేస్తున్న అధికారులు, తెదేపా నాయకులు

## బీమా రంగంలలో 100% ఎఫ్డిఐ నష్టదాయకం.. సమ్మెకైనా మేము వెనకాడం

### ఎల్ఐసి ఉద్యోగుల సంఘం

రాయదుర్గం, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త:


ఇన్సెరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి బి.క్రిష్ణభూషణ్

ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించిన మేరకు బీమా రంగంలలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి పరిమితిని 74%నుండి 100%కు పెంచడం బీమారంగానికి, పాలసీదారులకు మేలు చేయదని, 100%ఎఫ్డిఐ అంటే అర్థం స్వదేశీ బాగస్వామి కంపెనీ లేకుండానే ఒక విదేశీ ఇన్సూరెన్స్ కంపెనీ భారతదేశంలో నేరూ ఏర్పాటు కావడమేనని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి బి.క్రిష్టిభూషణ్ పేర్కొన్నారు. శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఇదే జరిగితే భారతదేశంలో 1956కు ముందు పాలసీదారులను ముంచేసిన మోసాలు పునరావృతమవుతాయని, గ్రామీణ ప్రాంతాలకు కూడా బీమా రక్షణ విస్తరింపజేసి, పాలసీదారులకు చెల్లింపులు బాధ్యతగాను, సకాలంలోనూ చేస్తూ, దేశాభివృద్ధికి నిధులను అందిస్తున్న ఎల్ఐసి పరోక్షంగా ఈ నిర్ణయం దెబ్బతీస్తుందన్నారు. ప్రస్తుతం 74%పరిమితి ఉన్న ఈ పరిస్థితులో కూడా కొత్తగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఆ మేరకు కూడా వచ్చింది లేదని, ఉపాధి అవకాశాల్ని సృష్టించింది లేదని, బీమా రక్షణను గ్రామీణ ప్రాంతాలకు అదనంగా విస్తరించింది లేదన్నారు. దేశాభివృద్ధికి సహకారం అందించింది కూడా లేదన్నారు. మరి ఎందుకని 100% ఎఫ్డిఐని అనుమతిస్తున్నారు?, ఈ ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం దగ్గర సమాధానం లేదన్నారు. అఖిలభారత బీమా ఉద్యోగ ఉద్యోగుల సంఘం(ఎఐఐఇఎ) ఆధ్వర్యంలలో ఈ నిర్ణయాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ఈ బడ్జెట్లో సమావేశాలోన్ల బీమా రంగంలో ఎఫ్డిఐ పెంచుతూ బీమా చట్ట సవరణ బిల్లు తీసుకొచ్చే అవకాశం ఉందని మేము అనుంటున్నామన్నారు. అదే జరిగితే మేము సమ్మెకైనా వెనుకాడమని తెలిపారు.

## పేదల సంక్షేమానికి పెద్దపీట, ఏపి రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకారం అభినందనీయం

### బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బంగారు మల్లారెడ్డి

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త:


బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బంగారు మల్లారెడ్డి ఫైల్ఫోటో

పేదల సంక్షేమానికి పెద్దపీట, ఏపి రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకారం అబినందనీయమని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బంగారు మల్లారెడ్డి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మధ్యతరగతి ప్రజలకు లక్షల కోట్ల పన్నుల భారం తగ్గించారని, ఇప్పుడు రూ.లక్ష ఆదాయం సంపాదించే వారికి ఆదాయపు పన్ను లేదని, ఒక రూపాయి జాగ్రత్త చేసుకోవడం అంటే ఓ రూపాయి సంపాదించుకోవడమే అంటారన్నారు. ఇప్పుడు పన్ను భారం అంతా తీసివేయడం వల్ల ఒక్కో మధ్యతరగతి కుటుంబానికి ఏడాదికి రూ50 నుండి రూ.1.5లక్షల వరకు ఆధాయాన్ని కేంద్రం ప్రభుత్వం ఇచ్చినట్లు ప్రధాని మోదీ గుండెల్లో ఎప్పుడూ మధ్యతరగతి వారు ఉంటారన్నారు. ఆ విషయం మరోసారి ఈ బడ్జెట్తో నిరూపితమయిందన్నారు. ఎన్డీఏ పాలనలో ప్రజల ఆధాయం గణనీయంగా పెరిగిందని, దానికి తగ్గట్లుగానే పన్ను వినహాయింపులు ఇస్తూ, ప్రజలు ఆర్థికంగా ఎదిగేలా చేయడానికి సంకల్పిచిన కేంద్రానికి ఈ సందర్భంగా మధ్యతరగతి ప్రజలందరి తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. దేశ పురోభివృద్ధికి ఉపయోగపడే బడ్జెట్ అని కాన్ఫడేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ సంతృప్తి వ్యక్తం చేసిందన్నారు. స్టాక్ మార్కెట్లన్నీ పాజిటివ్గా తీసుకున్నాయని, ప్రాణాధర మందుల ధరలను తగ్గేలా నిర్ణయించడం ప్రభుత్వ మానవతాదృకత్వమన్నారు.

## ఘనంగా మడివాల మాచి దేవుని జయంతి ఉత్సవాలు.

రాయదుర్గం రూరల్, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త:


జయంతోత్సవాలు జరుపుకుంటున్న రజక సోదరులు

రాయదుర్గం పట్టణ న వీ ం వ ం ల ో ని మల్లాపురం లేవుట్ నందు రజకుల కుల దైవం ఆయినటువంటి శ్రీ మడివాల మాచి దేవుని జయంతి ఉత్స వాలు ఆర్ఆర్ఎఎస్ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని రజక కుల పెద్దలు యువకులు పెద్దఎత్తున పాల్గొని పూజారి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఆర్ఎఎస్ కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని పాల్గొని విజయవంతం చేసినటువంటి కుల పెద్దలకు, యువకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు, అదేవిధంగా గ్రామ, మండల, పట్టణ స్థాయిలో రజక సామిజిక వర్గం ఏకమై ఐక్యతతో చాలా కాలంగా ఉన్న అపరిష్కృత సమస్యలను పర్కిరించుటకు కృషి చేయాలని కోరుచున్నారన్నారు. త్వరలోనే మన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులను కలిసి రజక కళ్యాణమంటపం నిర్మాణానికి కృషి చయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైనటువంటి ఏ అక్కమ్మవారి తిప్పేస్వామి, మెచ్చిరి శివశంకర్, మూర్కెట్ పొన్నూర్స్వామి, గోవిందవాడ తిప్పేస్వామి, బీమా రమేష్, పుంపా సిద్దేశ్, కంబయ్య, వన్నూరుసాన్వమి చిప్పగిరి స్వామి, రాయదుర్గం భీమన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ మడివాలా మాచి దేవుని ఉత్సవాలు

రాయదుర్గం టౌన్ పిబ్రవరి 2 (ప్రభాత వార్త)

రాయదుర్గం పట్టణంలో మల్లాపురం లే అవుట్ నందు రజకుల కులదైవం అయినటువంటి శ్రీ శ్రీ మడివాల మాచి దేవుని జయంతి ఉత్స వాలు ఆర్ఆర్ఏఎస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని రజకకుల పెద్దలు యువకులు, పెద్ద ఎత్తున పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ ఆర్ ఏ ఎస్ కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినటువంటి కుల పెద్దలకు యువకులకు పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు. అదేవిధంగా గ్రామ మండల పట్టణ స్థాయిలో రజక సామాజిక వర్గం ఏకమై ఐక్యతతో చాలా కాలంగా ఉన్న అపరిష్కృత సమస్యలను పరిష్కరించుటకు కృషి చేయాలని కోరుతున్నట్లు త్వరలోనే మన రాయదుర్గం నియోజకవర్గం గౌరవ ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ను కలిసి రజక కళ్యాణమండపం నిర్మాణానికి కృషి చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైనటువంటి ఏ అక్కమ్మవారి తిప్పేస్వామి, మెచ్చిరి శివశంకర్, మార్కెట్ పొన్నూరు స్వామి, గోవిందవాడ తిప్పేస్వామి, బీమా రమేష్, పుంపా సిద్దేశ్, కంబయ్య వన్నూరు స్వామి, చిప్పగిరి స్వామి, రామదుర్గం భీమన్న, మొదలగు వారు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ

శెట్టూరు, ఫిబ్రవరి 1. ప్రభాతవార్త


పెన్షన్లను పంపిణీ చేస్తున్న తెలుగుదేశం నాయకులు

మండల వ్యాప్తంగా నేడు పెన్షనర్లకు. తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు సచివాలయ సిబ్బంది కలిసి ఉదయం పెన్షనర్ల ఇంటి దగ్గరకు వెళ్లి. సంబంధిత లబ్ధిదారులకు నగదును అందజేయడం జరిగింది. మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామంలోనూ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ సొమ్మును సచివాలయ సిబ్బంది చేతులు మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున ఆయా గ్రామాలకు సంబంధించి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొంచిరెడ్డిపల్లి లో పెన్షన్ల పంపిణీ చేసిన ఎంపీడీవో

బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 1 ప్రభాతవార్త


పెన్షన్ల పంపిణీ చేస్తున్న ఎంపీడీవో

బ్రహ్మన ముద్రం మండలం గొంచి రెడ్డిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశాలమేరకు బ్రహ్మస ముద్రం మండలం మండల్ కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు సూచనల మేరకు శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం స్థానిక కూటమి నాయకులతో కలిసి వృద్ధులకు పెన్షన్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బ్రహ్మసముద్రం మండలం ఎంపీడీవో నందకిషోర్ ఏపీఎం హుస్సేన్ అగ్రికల్చర్ అసిస్టెంట్ తేజస్విని మాజీ ఎంపీపీ భర్త వన్నూరు స్వామి, టిడిపి నాయకులు ప్రసాద్, అమర్నాథ్, మహేష్ బోయ మల్లికార్జున, మారెప్ప,బోయ నర్స ప్ప సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు పోరును విజయవంతం చేయండి

### -వైకాపా జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి

గుంతకల్లు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త


మాట్లాడుతున్న నైరుతిరెడ్డి

ఈ నెల 5వతేదీన అనంతపురం నగరంలో తలపెట్టనున్న ఫీజు పోరు ధర్నాను విజయవంతం చేయాలని వైకాపా జిల్లా ఉపాధ్యక్షురాలు, మున్సి పల్వైస్చైర్పర్సన్ నైరుతిరెడ్డి పిలుపునిచ్చారు. ఈమేరకు పట్టణం లోని క్యాంపుకార్యాలయంలో వైకాపా నాయకులతోకలిసి ఆమెఫీజు పోరుకు సంబంధించిన గోడపత్రికలను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీ మేరకు ఫీజు రీయింబర్స్ మెంట్కు సంబంధించిన నిధులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెంటనే విడుదల చేయాలన్న డిమాండ్తో ధర్నా నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున విద్యార్థులు తరలిరావాలని ఆమె కోరారు.

## ప్రభుత్వ స్థలంలో షెడ్డు కట్టాడని దివ్యాంగుని కట్టడం నేలమట్టం

### -30 ఏళ్లుగా పొజిషన్లో ఉండి ప్రహరీగోడ కట్టుకున్న..గ్రామంలో అందర్నీ వదిలేసి నాపై రూల్స్ ప్రయోగించారు

### -ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించారన్న ఫిర్యాదు మేరకు చర్యలు..తహశీల్దార్ మారుతిప్రసాద్

గోరంట్ల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త


కట్టడాన్ని కూల్చివేస్తున్న దృశ్యం


యంత్రానికి అడ్డంగా కూర్చున్న బాధిత వివ్యాంగుడు

ప్రభుత్వ స్థలంలో అనుమతులు లేకుండా అక్రమంగా షెడ్డు కట్టారన్న గ్రామస్తుల ఫిర్యాదు మేరకు అక్రమ నిర్మాణాలను కూల్చివేసినట్లు తహశీల్దార్ మారుతిప్రసాద్ తెలిపారు. వివరాలు ఇలా వున్నాయి. గోరంట్ల మండలం వందవల్లి పంచాయతీ పరిధిలోని ఖాజాపురం గ్రామానికి చెందిన గొల్ల కృష్ణప్ప గ్రామ చివర తన భూమి సమీపంలోని 30 ఏళ్లుగా అనుభవంలో వున్న ప్రభుత్వ స్థలంలో తన భూమికి సరిహద్దుగా వున్న స్థలంలో షెడ్డు నిర్మించుకున్నామని అయితే ఆదినంలోని మరో నాలుగు సెంట్ల ప్రభుత్వ స్థలంలో ఎవరికి ఇబ్బంది లేదన్న కారణంతో ప్రహరీగోడలు నిర్మించుకున్నానని గిట్టని వ్యక్తుల ఫిర్యాదు మేరకు అధికారులు అన్యాయంగా మా నిర్మాణాలను కూల్చేశారని బాధిత గొల్ల కృష్ణప్ప ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఈ సంఘటనపై తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించారన్న ఫిర్యాదు మేరకు పలు దఫాలుగా నోటీసులు జారీ చేశామని ముందస్తు సమాచారంతోనే అక్రమ నిర్మాణాలు తొలగించామన్నారు. ఈ అక్రమ నిర్మాణాల తొలగింపులో తహశీల్దార్తో పాటు ఎస్ఐ శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం

### -ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రామానందన్

లేపాక్షి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త


సమావేశంలో పాల్గొన్న ఆలయ చైర్మన్ రామానందన్

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి శ్రీదుర్గా, పాపనాశేశ్వర, వీరభద్ర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రామానందన్ పేర్కొన్నారు. శనివారం వీరభద్రస్వామి ఆలయంలో చైర్మన్ అధ్యక్షతన శివరాత్రి బ్రహ్మోత్స వాలపై ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి, కమిటీ సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గత ఏడాది కంటే ఈ సంవత్స రం శివరాత్రి ఉత్స వాలను సాంప్రదాయబద్దంగా నిర్వహిద్దామన్నారు. పర్యాటకులకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అసవరమైన సౌకర్యాలను కల్పిద్దామని సూచించారు. పర్యాటకులు అధిక సంఖ్యలో వచ్చేలా చూడడమే ప్రధాన ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది పర్యాటకులు, భక్తులు శివరాత్రి బ్రహ్మోత్స వాలకు అత్యధికంగా తరలివచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా దసరా ఉత్స వాల లాగే శివరాత్రి ఉత్స వాలకు వాలంటీర్లను అధిక సంఖ్యలో తీసుకొద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాస్కుమార్, ఆలయ కమిటీ సభ్యులు గోపి, నాగరాజు, నరసింహమూర్తి, ఆదినారాయణ, చోళసముద్రం ఉపసర్పంచు చంద్ర, రామానందన్ మిత్రులు అనిల్కుమార్, గంగరాజు, పాల్గొన్నారు.

## 3న ప్రజా సమస్యల పరిష్కారవేదిక

లేపాక్షి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షిలోని తహశీల్దార్ కార్యాలయంలో ఈ నెల 3వతేదీ సోమవారం ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తహశీల్దార్ సౌజన్యలక్ష్మిపేర్కొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం మండలం నుండి పలువురు ప్రజలు పెనుకొండ ఆర్డీఓ కార్యాలయానికి, పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయానికి వెళుతున్నారని పేర్కొన్నారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు లేపాక్షి మండల తహశీల్దార్ కార్యాలయంలోనే సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు తమ సమస్యలను ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక దృష్టికి తీసుకోస్తే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు హాజరవుతారని తహశీల్దార్ తెలిపారు.

## గుత్తిఅర్బన్, రూరల్లో 98 శాతంకుపైగా పెన్షన్ల పంపిణీ

గుత్తి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త


పెన్షన్లను ఎంపిడిఒ అందచేస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపాలిటీ, గ్రామీణ ప్రాంతాల్లో శనివారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టిఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం దాదాపు 98 శాతానికి పైగా పూర్తయింది. మున్సిపాలిటీ పరిధిలో 4475 మంది వివిధ కేటగిరీల కింద పెన్షన్ దారులు వుండగా వారికి 2.21 కోట్ల రూపాయల మేర ప్రభుత్వం విడుదల చేసింది. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో 6117 మంది పెన్షన్దారులకు గాను ప్రభుత్వం 2.79 కోట్లను విడుదల చేసింది. పట్టణంలో మున్సి పల్ కమీషనర్ జబ్బార్మియా ఆధ్వర్యంలో అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎంపిడిఒ ప్రభాకర్నాయక్ ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని వార్డు, గ్రామ సచివాలయం సిబ్బంది, వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది పంపిణీ చేశారు. ఉదయం 6 గంటల నుండి పెన్షన్ల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సిబ్బందితో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ పేదల సంక్షేమానికి పెద్దపీట

మడకశిర ఫిబ్రవరి 01 ప్రభాతవార్త:


బీజేపీ చంద్రశేఖర్

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ పేద మధ్యతరగతి ప్రజ లసంక్షేమానికి పెద్దపీట అని రాష్ట్ర కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఎస్.చంద్ర శేఖర్ అన్నారు. లక్షల కోట్ల పన్నుల భారం తగ్గించారు. ఇప్పుడు రూ. లక్ష ఆదాయం సంపాదించే వారికీ ఆదాయపు పన్ను లేదు. ఒక రూపాయి జాగ్రత్త చేసుకోవడం అంటే.. ఓ రూపాయి సంపాదించుకోవడమే అంటారు. ఇప్పుడు పన్ను భారం అంతా తీసివేయడం వల్ల ఒక్కో మధ్యతరగతి కుటుంబానికి ఏడాదికి రూ.50 నుంచి రూ.1.5 లక్షల వరకూ ఆదాయాన్ని కేంద్రం ప్రభుత్వం ఇచ్చినట్లే అని ఆయన అన్నారు. ప్రధాని మోదీ గుండెల్లో ఎప్పుడూ మధ్యతరగతి వారు ఉంటారు. ఆ విషయం మరోసారి ఈ బడ్జెట్తో నిరూపితమయింది. ఎన్డీఏ పాలనలో ప్రజల ఆదాయం గణనీయంగా పెరిగింది. దానికి తగ్గట్లుగానే పన్ను మినహాయింపులు ఇస్తూ.. ప్రజలు ఆర్థికంగా ఎదిగేలా చేయడానికి సంకల్పించిన కేంద్రానికి ఈసందర్భంగా మధ్యతరగతి ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. దేశ పురోభివృద్ధికి ఉపయోగపడే బడ్జెట్ అని ప్రాణాధర మందుల ధరలను తగ్గేలా నిర్ణయించడం ప్రభుత్వ మానవతా దృక్పధానికి నిదర్శనమని అన్నారు. పోలవరం ప్రాజెక్టు అదనపు సాయం చేయడానికి, సవరించిన అంచనాలను కేంద్రం ఆమోదించడం ఆంధ్రప్రదేశ్కు గొప్ప వరం. అమరావతికి గత బడ్జెట్లో చేసిన సాయంతో రూ. 40 వేల కోట్లపనులు ప్రారంభమవుతున్నాయి. వచ్చేనాలుగేళ్లలో హడ్కో, ప్రపంచ బ్యాంక్ సహా వివిధ వర్గాల నుంచి నిధులు వస్తాయి. డబుల్ ఇంజిన్ పాలన ప్రయోజనాలను ఏపీ గరిష్టంగా పొందుతోంది. విమాన కనెక్టివిటీ లేని కొండ ప్రాంతాలు, ఈశాన్య ప్రాంతాల్లో ఉడాన్ పథకం కింద చిన్నచిన్న విమానాశ్రయాలు, హెలిప్యాడ్లు నిర్మించే పథకాన్ని బడ్జెట్లో ప్రతిపాదించారు. దీని వల్ల అరకు, పాడేరుకు విమాన కనెక్టివిటీ ఏర్పాటు చేసే అవకాశం ఏపీకి లభించబోతోంది. ఇంత అద్భుతమైన బడ్జెట్ ప్రకటించిన ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ కు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నామని అన్నారు

## ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్షకి 349 మంది విద్యార్థులు గైరహాజరు.

కొత్తచెరువు ఫిబ్రవరి 1 ప్రభావతవార్త

శ్రీ సత్య సాయి జిల్లా నందు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు శనివారం ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ (నైతికత మరియు మానసీయ పరీక్ష) ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రఘునాథ్ రెడ్డి తెలిపారు ఈ పరీక్షకు 13134 మంది విద్యార్థులు కి గాను 12785 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు 349 మంది పరీక్షకు గైరహాజరు కావడం జరిగింది పరీక్ష హాజర శాతం 97.34గా నమోదయింది స్పెషల్ ఆఫీసర్ చెన్నకేశవ ప్రసాద్, జిల్లా పరీక్ష నిర్వహణ కమిటీ సభ్యులు సురేష్ బాబు రామరాజు శ్రీనివాసరెడ్డి ఈరోజు జరిగిన పరీక్షను పర్యవేక్షించడం జరిగింది.

## కన్యకా పరమేశ్వరిదేవి స్వర్ణోత్సవాలు

బెలుగుప్ప, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త


అమ్మవారి విగ్రహం, హోం చేస్తున్న ఆర్యవైశ్య సభ్యులు

బెలుగుప్ప మండల కేంద్రంలో వాసవి కళ్యాణ మండపంలో శనివారం కన్యకా పరమేశ్వరిదేవి స్వర్ణోత్స వాలలో భాగంగా సుప్రబాత సేవ, ప్రార్థనలు, గణపతి పూజ, కృశ్చరణం, నాంది సమారాధణ, పున్యవహచనం, మహ సంకల్పం, రుతుక్గ్రాహణ, మధుపర్కం, బ్రహ్మకుచ్ఛ హోమం, జీర్ణ అష్ట బంధ హోమం, అష్ట బంధ శుద్ది, అష్టబంద లేపన, డింబశుద్ద హోమం, మహ మంగళహారతి, ఆర్యవైశ్య సభ్యులు, ఆర్యవైశ్య మహిళలు, ఆర్యవైశ్య యువజన సభ్యులు వచ్చిన భక్తాదులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం సాయంత్రం విమాన కళశ శుద్ది, విమాన కళశ హోమం, ఆదివాసి హోమం, వాస్తు హోమం, రాక్షస హోమం, రాసజ్ఞ హోమం, నవచండీ పారాయణం, మహ మంగళహారతి, ఆర్య వైశ్య కుటుంబ సభ్యులకు అమ్మవారిని భక్తి శ్రద్దలతో మొక్కులు తీర్చుకుని తీర్థప్రసాదాలు అందజేశారు.

## గీతకార్మికులకు మద్యం దుకాణాల కేటాయింపుకు దరఖాస్తుల ఆహ్వానం

గుత్తి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

గుత్తి ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గీతకుల కార్మికులకు జనాభా నిష్పత్తి ప్రకారం గుత్తి మున్సిపాలిటీ పరిధిలో ఈడిగ కులానికి ఒక మద్యం షాపు, గుత్తి రూరల్ మండల పరిధిలో గౌడ కులానికి ఒక మద్యం షాపు కేటాయించారని ఈ షాపుల కేటాయింపుకు దరఖాస్తు చేసుకోవాలని గుత్తి ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మోహన్రెడ్డి తెలిపారు. ఇందుకోసం ఆన్లైన్, ఆఫ్లైన్ పద్దతుల్లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ నెల 5వతేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. అనంతపురం జిల్లాలోని 10 ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 2 లక్షల రూపాయల నాన్ రిఫాండబుల్ సొమ్ముతో కొత్త మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకోవాలని ఈ కులాలకు ప్రభుత్వ లైసెన్స్ ఫీజులో 50 శాతం రాయితీ వుంటుందన్నారు. దరఖాస్తుదారులు స్థానిక జిల్లా వాసులు అయి వుండాలని నేటివిటీ సర్టిఫికెట్తో పాటు సబ్కాస్ట్ సర్టిఫికెట్ దరఖాస్తుతో పాటు సమర్పించాలన్నారు. ఈ నెల 7వతేదీన కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో లాటరీ పద్దతిలో షాపుల కేటాయింపు చేస్తామని ఆయన తెలిపారు.

## కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి ప్రాధాన్యత ఇవ్వడం పట్ల హర్షం

గుంతకల్లు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త


కొలిమి శేఖన్న

కేంద్రంలోని ఎన్డిఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి ప్రాధాన్యత ఇవ్వడం పట్ల నమామి గంగే రాష్ట్ర కో కన్వీనర్ కొలిమి శేఖన్న శనివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్కు నిధులతో పాటు పరిశ్రమలకు రాయితీలు కల్పించారన్నారు. అలాగే నూతన ఎయిర్పోర్టులు నెలకొల్పడానికి కూడా బడ్జెట్లో నిధులు కేటాయించారన్నారు. ప్రధానంగా బడ్జెట్ పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరిగే విధంగా వుందని ఆయన పేర్కొన్నారు.

## శ్రీకోడిరంగనాథస్వామి ఆలయం అభివృద్ధికి రామానందన్ రూ.25 వేలు విరాళం

లేపాక్షి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త


విరాళం అందచేస్తున్నరామానందన్

మండలంలోని సిరివరం గ్రామంలో వెలసిన శ్రీకోడిరంగనాథస్వామి ఆలయం అభివృద్ధికి లేపాక్షి వీరభద్రాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ రామానందన్ 25 వేల రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అంద చేశారు. ఈ నెలలో శ్రీకోడిరంగనాథస్వామి బ్రహ్మోత్స వాలు నిర్వహించడం జరుగుతుందని ఇందులో ఆలయ గోపురానికి రంగులు వేసేందుకు అవసరమైన మొత్తాన్ని అందించాలని కమిటీ సభ్యులు రామానందన్ను కోరారు. అందుకు స్పందించిన ఆయన 25 వేల రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రామానందన్ మాట్లాడుతూ ఆలయాల నిర్మాణాలు, ధార్మిక కార్యక్రమాలకు తనవంతు సహాయ సహకారాలు అందచేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు సజ్జగంటప్ప, హనుమంతు, రామచంద్రప్ప, నరసేగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ దుస్తులతోనే ఆలయ దర్శనం

### -ఆలయ ప్రతిష్టను కాపాడే బాధ్యత అందరికీ ఉండాలి

### -ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రామానందన్


పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

లేపాక్షి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దేవాలయం దక్షిణ భారతదేశంలోనే శిల్పకళా వైభవానికి నిలయమైన దుర్గా వీరభద్ర పాపనాశేశ్వరస్వాముల దేవాలయం సందర్శనకు వచ్చే భక్తులు, యాత్రికులు, పర్యాటకులు సాంప్రదాయ దుస్తులతో రావాలని అంతేకాకుండా రెండు రోజుల్లో ఈ నిబంధనలను సిబ్బందికి కూడా అమలు చేయడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్ వెల్లడించారు. శనివారం మధ్యాహ్నం ఆలయం ఆవరణలో సాంప్రదాయ దుస్తుల బ్యానర్లను ఆవిష్కరించి దేవాలయం ముఖ్య ప్రదేశాల్లో వాటిని ఏర్పాటు చేశారు. ఈ సాంప్రదాయానికి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి పట్టు పంచలు, వివిధ రకాల వస్త్రాలను ఏర్పాటు చేయడానికి త్వరలోనే కృషి చేస్తామన్నారు. వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మన సంస్కృతి సాంప్రదాయాలను దేవాలయం విశిష్టతను కాపాడే బాధ్యత అందరిపై వుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి నరసింహమూర్తి, ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఛలో హైదరాబాద్

**- ఎంఇఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్**



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్నదని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఈ నెల 7న హైదరాబాద్‌లో వేల గొంతులు-లక్షల డప్పులు పేరుతో మాదిగల సాంస్కృతిక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఈఎఫ్) జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ తెలిపారు. శనివారం నగరంలోని ఉపాధ్యాయ భవన్‌లో ఎమ్మార్పిఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా బండారు శంకర్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 7న ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి అనంతపురం జిల్లా మ ఆదిగలు డప్పులు సంకన వేసుకొని తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.గంగాధర్, ఎంఇఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు అమర్‌నాథ్, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప, ఎమ్మార్పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్ర, ఎమ్మార్పిఎస్ శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషణం, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నె పాకుల రమేష్, మాదిగ యువసేన జిల్లా అధ్యక్షుడు బాణాసి శీనా, ధర్మవరం నేత బూదెప్ప, మాదిగ మహిళా నాయకురాలు కొమ్మూరి సునీత, ఎంఇఎఫ్ నగర అధ్యక్షులు మీసాల నాగభూషణం, నారాయణస్వామి, శింగనమల ఓబులేసు, పామిడి లాలెప్ప, వెంకటాపురం నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వి కళాశాలలో వసంత పంచమి వేడుకలు



మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వరప్రసాద్

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

స్థానిక ఎస్వి డిగ్రీ అండ్ పిజి కళాశాలలో సంస్కృత శాఖ వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించింది. కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర్‌రెడ్డి పాల్గొని సరస్వతిమాత చిత్రపటానికి పూలహారమును సమర్పించి దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వసంత పంచమి విశిష్టతను తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వరప్రసాద్ వసంతపంచమి యొక్క పుట్టుక గొప్ప తనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్కృత శాఖాధిపతి డాక్టర్ అండ్ ఆదెప్ప వసంత పంచమి రోజున సరస్వతి దేవిని మాఘ పంచమి పేరిట ఆరాదిస్తారని, సర్వ విద్యలకు ఆధారం వాగ్దేవి గనుక చిన్నా పెద్దా తేడా లేకుండా పుస్తకాలు, కళలు అమ్మవారి దగ్గర పెట్టి ఆరాదిస్తారన్నారు. సంగీత, నృత్య సాహిత్యాలకు కూడా ఈ వాగ్దేవియే మూలమని ఈ దేవిని జ్ఞానప్రాప్తి కోసం ఆరాధిస్తారన్నారు. సరస్వతీ ఆరాధన వలన వాక్సుచి కలుగుతుందని, వ్యాస వాల్మీకి వాదులు కూడా ఈ తల్లి అనుగ్రహంతో వేద విభజన చేయడం, పురాణాలు, గ్రంథాలు కావ్యాలు రచించడమైందని అన్నారు. హిందీ శాఖాధ్యక్షులు డా.శ్రీనివాసులు, తెలుగు శాఖాధ్యక్షులు డా.ఇ.మురళీధర్, ఎ.ఓ శ్రీనాథ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన ఎంపిటిసి కృష్ణారెడ్డి



ఎమ్మెల్యే పరిటాల సునీతకు పుష్పగుచ్చాం అందజేస్తున్న ఎంపిటిసి కృష్ణారెడ్డి.

**అనంతపురం రూరల్,ఫిబ్రవరి01ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీలో అధికారులు రైతుల నుంచి కందులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విచ్చేయడంతో ఆమెకు రాచానపల్లి ఎంపిటిపి కృష్ణారెడ్డి,పిల్డ్‌అసిస్టెంట్ సతీష్‌కుమార్‌రెడ్డి పుష్పగుచ్చాం అందజేసి స్వాగతం కలికారు.

## విద్యార్థులకు అండగా ఫీజు పోరు

**- పోస్టర్లను ఆవిష్కరించిన సమన్వయకర్త ఎం.వీరాంజినేయులు**



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త ఎం.వీరాంజినేయులు

**శింగనమల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కూటమి ప్రభుత్వంపై ఈ నెల 5వ తేదిన చేపట్టబోతున్న ఫీజు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ సమన్వయకర్త ఎం.వీరాంజినేయులు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయంలో ఫీజు పోరు పోస్టర్లను నియోజకవర్గ సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం.శ్రీనివాసులు నాయక్, జిల్లా అధికార ప్రతినిధి ఎన్‌వి.నారాయణ, పార్టీ శ్రేణులతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు సకాలంలో ఫీజు రీయెంబర్స్ మెంట్ చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఫిబ్రవరి 5న రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామన్నారు. ఇప్పటి వరకు 3,900 కోట్లు ఫీజులు, స్కాలర్‌షిప్‌లు, బకాయిల ఫీజులు చెల్లించకపోగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థులను నానా ఇక్కట్లకు గురి చేస్తున్న విద్యా సంస్థలు, విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతోందన్నారు. దీనిని వైఎస్‌ఆర్‌సిపి ఏ మాత్రం సహించబోదని, పిల్లలకు న్యాయం జరిగే వరకు తమ పార్టీ పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన ఎంపిడిఓను కలిసిన దాసరి వెంకటరమణ

**శింగనమల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

శింగనమల మండలంలోని ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన ఎ.భాస్కర్‌ను శనివారం వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాగలగుడ్డం దాసరి వెంకట రమణ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట వైఎస్‌ఆర్‌సిపి యూత్ నాయకులు పాల్గొన్నారు.



ఎంపిడిఓకు పూలబొకే అందిస్తున్న దాసరి వెంకట రమణ

## నేటి నుంచి పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ-శిక్షణ తరగతులు

**- బీసీ వెల్ఫేర్ డీడీ ఖుష్బూ కొఠారి వెల్లడి**



**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

మార్చిలో జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో బీసీ హాస్టల్స్‌లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు అంతా ఉత్తీర్ణత సాధించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు బీసీ వెల్ఫేర్ డీడీ ఖుష్బూ కొఠారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురం జిల్లాలోని బీసీ హాస్టల్‌లో 647 మంది పదో తరగతి విద్యార్థులున్నారన్నారు. పదో తరగతి విద్యార్థులు క్రియేటర్ క్రిష్ణ ప్రేరణ, గణితం, సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులపై టీచర్లతో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈనెల 2వ తేదీ తాడిపత్రి డివిజన్‌కు సంబంధించి తాడిపత్రిలోని కడప రోడ్డులో ఉన్న టెక్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు, అలాగే ఈనెల 4వ తేదీ అనంతపురం డివిజన్‌కు సంబంధించి అనంతపురంలోని కెఎస్‌ఎన్ డిగ్రీ కళాశాలలో, అలాగే ఈనెల 6న కళ్యాణదుర్గం డివిజన్‌కు సంబంధించి కళ్యాణదుర్గంలో బీసీ గర్ల్స్ కాలేజ్ హాస్టల్‌లో ప్రేరణ-శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిక్షణ తరగతులకు సంబంధించి అన్ని ఏర్పాటు పూర్తి చేశామన్నారు.

## డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో 20వ డివిజన్‌లో పింఛన్ల పంపిణీ



పింఛన్ల పంపిణీ చేస్తున్న దృశ్యం

**అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

అనంతపురం నగరంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమం అట్టహాసంగా కొనసాగింది. అనంతపురం నగరం సంగమేష్ నగర్ పరిధిలోని 20 డివిజన్‌లో ఉదయం 6 గంటల నుంచి డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి 20వ డివిజన్ యూనిట్ ఇన్‌చార్జ్ డాక్టర్ పిఎం లక్ష్మీప్రసాద్ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆదేశాల మేరకు సచివాలయ ఉద్యోగులతో కలిసి ఇంటింటికీ వెళ్లి పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగులు, వృద్ధాప్య పింఛన్లను ప్రతి నెల ఒకటో తారీఖునే పింఛన్లు ఇవ్వడం పట్ల దివ్యాంగులు వృద్దులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని పేర్కొన్నారు. అదే విధంగా ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే నాలుగు హామీలను అమలు చేశామన్నారు. రాబోయే రోజుల్లో కూడా సూపర్ సిక్స్ హామీలను ఇచ్చిన మాట ప్రకారం తప్పకుండా త్వరలో అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సచివాలయ, ఉద్యోగుల సిబ్బంది కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు పోరులో భాగస్వామ్యం కండి

**- వైసిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్**



ఫీజు పోరు ప్రచారాన్ని నిర్వహిస్తున్న వైసీపీ శ్రేణులు

**అనంతపురం సిటీ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయెంబర్స్ మెంట్ చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ వైసీపీ ఆధ్వర్యంలో 5న నిర్వహించే ఫీజు పోరులో భాగస్వామ్యం కావాలని వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. నగరంలోని పలు కళాశాలల్లో విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, నగరాధ్యక్షులు కైలాష్, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, నగరాధ్యక్షురాలు చంద్రశేఖర్‌లు విద్యార్థలను కలిసి ఫీజుపోరు కార్యక్రమాన్ని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నా విద్యార్థుల ఫీజు రీయెంబర్స్ మెంట్ చెల్లించకపోవడంతో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్యార్థులకు అండగా వైసిపి నిలుస్తుందని, ఫీజు పోరులో మీరంతా భాగస్వామ్యం కావాలని విద్యార్థులను వారు కోరారు. కార్యక్రమంలో వైసీపీ నాయకురాళ్లు భారతి, మహేశ్వరి, లక్ష్మి, విద్యార్థులు వెంకట్, శేఖర్, అరవింద్, రాజేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల భారంతో యువ రైతు మృతి

**నార్పల,ఫిబ్రవరి 01 ప్రభతవార్త**



అప్పుల భారాన్ని తట్టుకోలేక నార్పల మండలం వెంకటాంపల్లి గ్రామానికి చెందిన యువరైతు నాగప్రసాద్ (32) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.గ్రామస్థులు గమనించి అతడిని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే,చికిత్స పొందుతూ నాగప్రసాద్ మరణించాడు.కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, నాగప్రసాద్‌కు 6 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. కానీ పెట్టుబడుల కోసం తీసుకున్న రుణాలు పెరిగి రూ.11 లక్షల వరకు చేరాయని తెలిపారు. మృతుడికి భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. అధికారులు రైతు కుటుంబానికి సహాయం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## విద్యుత్ కేబుల్స్ అపహరణ

**శింగనమల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



డ్రిప్‌పైపులు కట్ చేసుకెళ్లిన దృశ్యం

మండల పరిధిలోని సోదనపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తోటలు, పొలాల్లోని పలువురు రైతుల విద్యుత్ కేబుల్ వైర్లు, డ్రిప్ పైపులు కత్తిరించి అపహరించారు. దాదాపు 20 రోజుల క్రితం ఇదే గ్రామంలో విద్యుత్ కేబుల్స్, వైర్లు చోరీ చేశారు. నెల తొరక్కనే మరోసారి దొంగలు చోరీ చేయడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పెరిగిన పంట పెట్టుబడులు, పండిన పంటకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్న తమను ఈ వరుస కేబుల్ వైర్ల చోరీ ఘటనలతో మరింత నష్టపోతున్నామని ఇప్పటికైనా పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టి దొంగలను పట్టుకోవాలని వారు కోరారు.

← విద్యుత్ కేబుల్ కట్ చేసిన దృశ్యం

## ముగిసిన సేల్స్ అండ్ మార్కెట్‌పై శిక్షణ



శిక్షణ ముగిసిన అభ్యర్థులతో కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర్‌రెడ్డి

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

స్థానిక యస్‌వి డిగ్రీ, పిజి కళాశాలలో ఎపిఎస్‌ఎస్‌డిసి, హెచ్ సిసిబి-వైఫోర్‌డి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ద్వితీయ సంవత్సరం బికాం, బిబిఎ విద్యార్థులకు సేల్స్ అండ్ మార్కెటింగ్‌పై శిక్షణా కార్యక్రమాలు గత మూడు రోజులుగా నిర్వహించారు. చివరి రోజు ముగింపు కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర్‌రెడ్డి మాట్లాడుతూ.. వ్యాపారంలో అభివృద్ధి చెందాలంటే మార్కెటింగ్ నైపుణ్యాలు కీలక భూమిక పోషిస్తాయని, వాటి యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. అలాగే ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్‌వివి. ప్రసాద్ మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలలో విద్యార్థులు చురుకుగా పాల్గొనడం వలన సమాజంలో వృత్తి విద్యతోనే ఉపాధి అవకాశాలు విరివిగా లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ ఆఫీసర్ యస్.సాయి రామ్, కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి డా.టి.విజయ్‌కుమార్, ఎపిఎస్‌ఎస్‌డిసి న ఆన్ టెక్నికల్ ఆఫీసర్ కె.నీరజ, హెచ్ సిసిబి-వైఫోర్‌డి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ షైక్ ఖలీల్ బాషా అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్దే లక్ష్యంగా సాగుతున్న ఎన్డీఏ ప్రభుత్వం

**- టిడిపి రూరల్ కన్వీనర్ ముసలిరెడ్డి**



ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేస్తున్న ముసలిరెడ్డి

**పామిడి, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త**

ప్రజల ఆశలు ఆకాంక్షలను నెరవేరుస్తూ అభివృద్దే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతోందని టిడిపి రూరల్ కన్వీనర్ ముసలిరెడ్డి పేర్కొన్నారు. మండల పరదిలోని పొగురూరు గ్రామంలో అధికారులు ఎన్డీఏ కూటమి పార్టీల శ్రేణులతో కలిసి శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అబ్దిదారులకు అందజేశారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని ఎన్డీఏ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని ప్రతినెల ఏదో ఒక గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెన్షన్ల పంపిణీకి హాజరవుతుండటమే అందుకు నిదర్శనం అన్నారు. ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ది రెండింటిని సమతూకంగా తీసుకెళ్ళటం చంద్రబాబునాయుడుకి మాత్రమే సాధ్యమని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎన్డీఏ కూటమి పార్టీల శ్రేణులు, సచివాలయ ఉద్యోగులు, పెన్షన్ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## యాడికి సి.ఐ.ఈరన్నను సన్మానం

**పామిడి, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త**



సిఐ ఈరన్నను సన్మానిస్తున్న ఎమ్మార్పీఎస్ నేత సాకే ఓబులేసు

ఉద్యోగులకు బదిలీలు పదోన్నతులు సర్వసాధారణమే కానీ విధి నిర్వాహణలో వారందించిన సేవలే చిరస్థాయిగా మిగిలి పోతాయని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు పేర్కొన్నారు. పామిడి పోలీస్‌స్టేషన్ సిఐగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్ళి యాడికి పోలీస్‌స్టేషన్ సిఐగా విధులు నిర్వహిస్తున్న ఈరన్నను శనివారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు ఆయన మిత్రబృందం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సాకే ఓబులేసు మాట్లాడుతూ నిజాయితీకి మూరుపేరుగా నిలిచి విధుల పట్ల అంకితభావంతో వ్యవహరిస్తూ సమస్యలపై తక్షణం స్పందించి పరిష్కారం చూపుతున్న సిఐ ఈరన్న సేవలు అమోఘమన్నరు. ఈకార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ జేఏసి సీనియర్ నాయకులు రాయలచెరువు మహేష్, కొండూరు బబ్లూ, కంబగిరి, మస్తాన్, సూర్యనారాయణ, విశ్వ తదితరులు పాల్గొన్నారు.

## 18 విభాగాల్లో పోటీ పడుతున్న 86 లఘు చిత్రాలు

**అనంతపురం ఓల్డ్ టౌన్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



షార్ట్ ఫిలిం ఫెస్టివల్ లో పాల్గొన్న నిర్వాహక కమిటీ సభ్యులు

అనంతపురం ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగుచున్న 7వ అనంత షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ లో భాగంగా 28, 29 రెండు రోజుల పాటు విద్యుత్ కళా ప్రివ్యూ థియేటర్ వేదిక జరిగాయి. ఫిలిం మేకర్, డైరెక్టర్ రషీద్ భాష తో పాటు హైదరాబాద్ నుండి వెంకట్ కట్టా గారు, విజయవాడ నుండి వేంకటేశ్వర రావు గారు విచ్చేసిన జ్యూరీ గత రెండు రోజుల నుండి 86 లఘు చిత్రాలను చూసి అందులో నుంచి 18 విభాగాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనపరిచిన వాళ్లకు 2వ తేదీన అనంత కన్వెన్షన్ హాల్ జరుగు అవార్డుల ప్రదానం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. లఘు చిత్రాల ప్రదశంలో కళ్యాణదుర్గం, ఉరవకొండ, కదిరి, గుంతకల్, నార్పల, రాయదుర్గం చెందిన లఘు చిత్ర నటులు, దర్శకులు పాల్గొన్నారు. పూర్తి వివరాలను 2వ తేదిన జరుగు లఘు చిత్రాల అవార్డు కార్యక్రమంలో తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిల్మ్ సొసైటీ సభ్యులు తోట బాలన్న, యాంకర్ రమేష్, గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మేపల్లిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



పింఛన్ పంపిణీ చేస్తున్న దేగల కృష్ణమూర్తి

**శింగనమల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామంలో శనివారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు గుమ్మేపల్లి సర్పంచు దేగల లలితమ్మ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో గ్రామంలోని పింఛన్ లబ్దిదారుల ఇంటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు 1వ తారీఖునే ఉదయమే పింఛన్ల పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది నాగరాజు, నవీన్, ఆర్‌బికె నవీన్‌కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు దేగల శ్రీనివాసులు, లక్ష్మయ్య, శివయ్య, ఓబుళపతి, వడ్డే రామాంజినేయులు, మల్లికార్జున, స్కూల్ కమిటీ చైర్మన్ ఆచారి లక్ష్మయ్య, ఎరిస్వామి, రామ్మూర్తి, వెంకటేష్, ఓబులేసు, బాలబ్రహ్మం, దేగల రామయ్య, గంగాధర్, బెస్త రంగయ్య, బెస్త నారాయణస్వామి, పింఛన్ లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరిటాల సునీతకు స్వాగతం పలికిన నాయకులు



ఎమ్మెల్యే పరిటాల సునీతకు పుష్పగుచ్చాం అందజేస్తున్న నాయకులు

**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:**

అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీలో అధికారులు రైతుల నుంచి కందులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విచ్చేయడంతో ఆమెకు కురుబ సంఘం మండల అధ్యక్షులు బండి ఈశ్వరయ్య,దూదేకుల సంఘం అల్లీఫిరా,రాచానపల్లి డిలర్ పసల ఆదినారాయణ పుష్పగుచ్చాంఅందజేసి స్వాగతం కలికారు.

## సకాలంలో ఫించన్ పంపిణీ చేశాం

**- కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్1 పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా.**

**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:**



పెన్షన్ అందజేస్తున్న క్లస్టర్ గ్రేడ్I పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా

అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి క్లస్టర్ పంచాయితీలోని ఫించన్‌దారులందరికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బందితోను, స్థానిక నాయకులతో కలసి ఇంటింటికి వెళ్లి ఫించన్‌ను పంపిణీ చేయడం జరిగిందని కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లా తెలిపారు. కక్కలపల్లి క్లస్టర్ పంచాయితీలు కక్కలపల్లి, రుద్రంపేట, కక్కలపల్లి కాలనీ, ఆదే విధంగా కురుకుంట పంచాయితీలో అనేక మందికి వివిధ కారణలతో మంచనానికి పరిమితమైన ఫించన్ దారులకు ఒక్కోరికి రూ.15వేలు మంజూరు కావడంతో మంజూరైన అమౌంట్‌ను ఫించన్‌దారులందరికి సకాలంలో పంపిణీ చేయడం జరిగిందని కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్1 పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సునీతకు స్వాగతం పలికిన టిడిపి నాయకులు



ఎమ్మెల్యే పరిటాల సునీతకు స్వాగతం పలుకుతున్న టిడిపి నాయకులు

**అనంతపురం రూరల్, ఫిబ్రవరి01, ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీలో అధికారులు రైతుల నుంచి కందులు కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విచ్చేయడంతో ఆమెకు రాచానపల్లి,సిండికేట్‌నగర్ గ్రామ కమిటీ టిడిపి నాయకులు బిల్లా నాగరాజు, పూత్త ఎర్రిస్వామి,బుల్లెట్ రఫి,పూత్త రాజ, బోజ్జయ్య, వీరేష్, కుమ్మర గోపాల్,వెంకట్,వెంకట రాముడు, రవి,మల్‌రాయుడు, డీలర్లు, మండల, స్థానిక నాయకులతో కలసి పుష్పగుచ్చాం అందజేసి స్వాగతం కలికారు.

## వైకుంఠ సమారాధనకు ఆర్థిక సాయం



మృతుడి భార్యకు ఆర్థిక సహాయం అందజేస్తున్న సాయి ట్రస్ట్ సభ్యులు

**అనంతపురం ఓల్డ్ టౌన్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

గత నెల 19వ తేదిన ప్రభాకర్ చౌదరి కాలనీ అలమూర్‌రోడ్ లో నివసిస్తున్న శంకర్ రెడ్డి అనారోగ్యంతో ప్రభుత్వ ఆసుపత్రి లో మృతి చెందగా అతనికి పిల్లలు ఎవరు లేకపోవడంతో బంధువులు ఎవ్వరు ముందుకు రాకపోవడంతో సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య విద్యార్థుల పరిక్షల కొరకు మృత దేహాన్ని ప్రభుత్వ వైద్య కళాశాలకు అప్పగించారు.మృతుడి కుటుంబ సభ్యులు అతనికి వైకుంత సమారాధన చేయాలనీ సాయి ట్రస్ట్ ను సంప్రదించగా కార్యక్రమ నిర్వహనకు గాను రూ.7500/ ఆర్థిక సాయాన్ని ఈ రోజు ట్రస్ట్ కార్యలయం లో అందచేసారు. అంతే కాకుండా ఆమె కు వితంతు పెన్షన్ వచ్చే విధంగా కలెక్టర్ ఇతర అధికారులను సంప్రదించి ఏర్పాటుచేస్తామని,41 వ రోజు మృతిని పేర అంత్యేస్టి హోమం, నారాయణ బలి హోమం, పిండ ప్రధానం సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తారని తెలిపారు.

## మచ్చా దత్తారెడ్డి మెరుపు సెంచరీ

**అనంతపురం క్లాక్ టవర్, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త**



మచ్చా దత్తారెడ్డి

మచ్చా దత్తారెడ్డి (105) మెరుపు సెంచరీ సాధించాడు తన అద్భుతమైన బ్యాటింగ్ తో ప్రత్యర్థి జట్టుకు చెమటలు పట్టించాడు కేవలం 49 బంతుల్లో 8 సిక్సర్లు, 8 బౌండరీలతో 100 పరుగులు పూర్తి చేశాడు. సంప్రసిద్ధి స్పోర్ట్స్ ఎస్టేడియో ఆధ్వర్యంలో బెంగళూరు ఎక్సపోజర్ మ్యాచ్ లో భాగంగా శనివారం జరిగిన మ్యాచ్ లో వైట్ కాలర్ బ్లూ ఎలెవన్ 58 పరుగులతో బెంగళూరు మావెరిక్స్ పై విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న వైట్ కాలర్ బ్లూ ఎలెవన్ నిర్ణిత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 200 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది మచ్చా దత్తారెడ్డి 53 బంతుల్లో 8 సిక్సర్లు, 8 బౌండరీలతో 105 పరుగులతో విజృంభించాడు అవినాష్ (29) అభిషేక్ (21) బెంగళూరు మావెరిక్స్ బౌలర్లు సుధీర్ 2 ప్రదీప్, తౌసిఫ్ చేరో ఒక్కొక్క వికెట్ తీసుకున్నారు. బెంగళూరు మావెరిక్స్ 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 142 పరుగులు చేసింది షోయబ్ (44) ప్రదీప్ (38) సౌద్ పాషా (23) పరుగులు చేశారు వైట్ కాలర్ బ్లూ ఎలెవన్ బౌలర్లు ప్రభావ్ 3, హితేష్ 3, పరిక్షిత్, మన్నావ్ ఒక్కో వికెట్ తీసుకున్నారు బ్యాటింగ్ లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన మచ్చా దత్తారెడ్డి (105) ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు

## నేడు శిల్పారామంలో భరతనాట్య ప్రదర్శనలు

**అనంతపురం రూరల్,ఫిబ్రవరి01 ప్రభాతవార్త:**

అనంత రూరల్ మండలం రాజీవ్‌కాలనీ పంచాయితీలో గల శిల్పారామంలో సంస్కృతీ సంప్రదాయాల సమాహారం వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం నృత్య కళా కేంద్రం,నృత్య గురువు,సంధ్యామూర్తి వారి శిష్య బృందంచే సాయంకాలం 5గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు భరతనాట్య నృత్య ప్రదర్శనాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కావున ప్రజలందరు ఈ కార్యక్రమానికి విచ్చే విజయవంతం చేయాలని శిల్పారామం పరిపాలన అధికారి ఎస్.క్రిష్ణప్రసాద్ కోరారు.

# కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండిచేయి..!

- డబుల్ ఇంజన్ సర్కార్ కాస్త సింగల్ ఇంజన్ సర్కార్‌గా మారింది
- ఎమ్మెల్సీ, రాష్ట్ర శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మెన్ వై.శివరామిరెడ్డి


ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మెన్ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త
కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండి చేయి చూపారని ఎమ్మెల్సీ, రాష్ట్ర శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మెన్ వై.శివరామిరెడ్డి విమర్శించారు. శనివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో రాష్ట్రానికి ప్రాధాన్యత కల్పించకపోవడం, కొత్తగా ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులు జరుగకపోవడం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. శనివారం ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ సంతృప్తికరంగా లేదని, ముఖ్యంగా వ్యవసాయదారులు, వ్యవసాయ కూలీలు, పేదలు, బడుగు, బలహీన వర్గాలకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. మధ్యతరగతి ఉద్యోగులకు రాబడి పన్ను మినహాయింపులు తప్పితే బడ్జెట్ కేటాయింపులు సంతృప్తికరంగా లేవన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు రంగంవైపు మళ్లించడానికి కేంద్రం పూర్తిగా తలుపులు తెరిచిందన్నారు. ముఖ్యంగా విదేశీ పెట్టుబడులకు రెడ్ కార్పెట్‌ను పరిచి దేశీయ సంస్థలను నిర్వీర్యం చేసేలా బడ్జెట్ ఉందన్నారు. రాష్ట్రానికి మునుపటి బడ్జెట్‌తో పోలిస్తే ఈ బడ్జెట్‌లో నిధుల కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం జరిగిందని దీనికి కూటమి ప్రభుత్వం పనితీరే కారణమని దుయ్యబట్టారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడిందని, అభివృద్ధి పరుగులు పెడుతుందని, నిధుల కేటాయింపుల్లో కొరతలు ఉండవని, కేంద్ర ప్రభుత్వం తమమీదే ఆధారపడిందని అందుచేత ఉదారంగా నిధులను కేటాయిస్తుందని ఊదరగొట్టిన కూటమి ప్రభుత్వ నేతలు ఇప్పటికైనా కళ్ళు తెరుచుకొని తమది సింగల్ ఇంజన్ సర్కార్ అని ప్రకటించే విధంగా బడ్జెట్ ఉందని ఎమ్మెల్సీ విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు కావస్తున్నా పెన్షన్ మినహా ఎన్నికల్లో ఇచ్చిన ఏఒక్క హామీను అమలు చేయలేదని విమర్శించారు. సూపర్‌సిక్స్ పథకాలలో ఏ ఒక్కటి అమలు చేయకుండా ప్రజలను వంచిస్తున్నారని ముఖ్యంగా రైతులు, పేదలు, విద్యార్థులు, బడుగు బలహీన వర్గాల వారికి అందాల్సిన సంక్షేమ పథకాల ఊసే లేకుండా చంద్రబాబు సర్కార్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రజలను మోసం చేయడంలో సూపర్ సక్సెస్ అవుతోందని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి వాపోయారు.

# మెరుగైన సమసమాజకోసం విద్య,వైద్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి

- మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి...! - ఫిబ్రవరి 5న ఫీజుపై పోరు విజయవంతం చేయాలని విద్యార్థులకు పిలుపు


మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి

ధర్మవరం,ఫిబ్రవరి 01,ప్రభాతవార్త
రాష్ట్రంలో మెరుగైన సమసమాజ నిర్మాణం కావాలంటే విద్య వైద్యానికి తగినంత ప్రాధాన్యత ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 5 న వైఎస్ఆర్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే ఫీజుపై పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి. శనివారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2004లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని అమలు చేశారని. ఆ పథకాన్ని ఇంతవరకు ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని కొనసాగిస్తున్నారని. అలాగే వైద్యానికి కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి ఆరోగ్యశ్రీ ద్వారా అనేక ప్రాణాలను కాపాడిన ఘనత కూడా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డిదే అన్నారు. ఉచిత పథకాలు ఇవ్వడం కంటే ప్రతి గ్రామంలో విద్య ద్వారా ఉద్యోగాలను సంపాదించుకొని తమ ఉన్నత స్థితిని పెంచుకోవడానికి విద్య చాలా అవసరమని, అందుకు విద్యార్థులకు పై చదువులు చదువుకోవడానికి ఉన్నత స్థానాలు పొందడానికి ఫీజు రీయింబర్స్మెంట్ తప్పనిసరిగా అందించాల్సిన అవసరం ఉందన్నారు.విద్యకు ప్రాధాన్యత కల్పించాలంటే బకాయి పడ్డ ఫీజు రియంబర్స్మెంట్ బిల్లులను విద్యార్థులకు చెల్లించి విద్యార్థులు ఎదిగేందుకు అవకాశాలు కల్పించాలని వైఎస్ఆర్సిపి పార్టీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5న ఫీజు రియంబర్స్మెంట్‌పై ఫీజుపోరు పేరుతో ధర్నాకార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు పెద్దఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ,విద్యార్థులు తమ గళాన్ని ఇవ్వాలని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం ఆయా ప్రైవేట్ పాఠశాలలకు తగినంత ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రభుత్వ పాఠశా లలో విద్యను అభ్యసించే విధంగా నాడు నేడు కార్యక్రమంలో పాఠశాలలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని పూర్తిగా గ్రహించితే గత ప్రభుత్వం విద్యార్థుల కోసం ఏమిచేసిందో తెలుసుకోవచ్చున్నారు.ప్రతి సంవత్సరం ఫీజు రీయింబర్స్మెంట్ ప్రతి విద్యార్థికి సక్రమంగా అందేవిధంగా ప్రభుత్వం చెల్లిస్తే విద్యార్థులు ఉన్నత స్థితికి ఎదిగి మెరుగైన సమాజం కోసం తోడ్పాటుదిస్తారని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు.

# కలెక్టర్ చొరవ...హాస్టల్స్ విద్యార్థుల భద్రతపై నిఘా...!

**మొదటిపేజీ తరువాయి...** సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి ఎస్సీ వెల్ఫేర్‌కు డిఎంఎఫ్ ఫండ్ నుండి రూ.12 లక్షలను మంజూరు చేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటుకు జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో టెండర్లు ఆహ్వానించారు. టెండర్ దక్కించుకున్న వారు ఒక్కో హాస్టల్‌కు నాలుగు సీసీ కెమెరాలు, మానిటర్, మౌస్, ఇతర సామాగ్రి ఏర్పాటు చేశారు. ఇలా ఒక్కో హాస్టల్‌కు రూ.14,600 చొప్పున రూ.7,44,600లతో దాదాపు నెల క్రితమే సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అలాగే బీసీ వెల్ఫేర్‌కు డిఎంఎఫ్ ఫండ్ రూ.9.50 లక్షలు మంజూరు చేశారు. సోషల్ వెల్ఫేర్‌కు ఇచ్చిన టెండర్ అప్రూవల్ రెట్లతోనే అన్ని హాస్టల్స్‌లో నాలుగు చొప్పున సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి దాదాపు వారం రోజుల నుండి పనులు చేస్తున్నారు. మరో వారం రోజుల్లో అన్ని హాస్టల్స్‌లో పనులు పూర్తి కానున్నాయి. అలాగే ఎస్టీ వెల్ఫేర్ హాస్టల్స్‌కు ఈఎంఎఫ్ ఫండ్ ద్వారా రూ.73 వేల రుపాయిలతో ఒక్కొక్క హాస్టల్‌కు నాలుగు చొప్పున సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికి రెండు హాస్టల్స్‌లో పూర్తి చేశారు. మిగిలిన మూడు హాస్టల్లో కూడా వచ్చే వారంలో పనులు పూర్తి కానున్నాయి.

నాలుగు సీసీ కెమెరాలలో ఒకటి గేటు వద్ద, మరొకటి వెనుక, మరొకటి డైనింగ్ హాల్, మరొకటి అవసరాన్ని బట్టి ఏర్పాటు చేయడానికి పాయింట్లు ఎంపిక చేశారు. హాస్టల్స్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన ఏదైనా ఘటన జరిగినా?, అందరి కదలికలు తెలుసుకొవడానికి బాగా ఉపయోగ పడుతుంది. హాస్టల్స్‌లో వసతి పొందుతున్న పేద విద్యార్థుల భద్రత కోసం జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా చొరవ తీసుకోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, సంక్షేమ శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నాగమోహన్‌దాస్ కమిటీకి సమయావకాశం విస్తరణ వద్దు

- మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు హెచ్.హనుమంతప్ప డిమాండ్


పత్రికాఘోష్టిలో మాట్లాడుతున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు హెచ్.హనుమంతప్ప

బళ్లారి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త
జస్టిస్ నాగమోహన్‌దాస్ కమిషన్‌కు మళ్లీ సమయావకాశం విస్తరణ చేయకూడదని తక్షణమే మధ్యంతర నివేదికను న్యాయమూర్తి నాగమోహన్‌దాస్ ప్రభుత్వానికి సమర్పించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు హెచ్.హనుమంతప్ప డిమాండ్ చేశారు. నగరంలో ఓ ప్రైవేట్ హోటల్లఓ శనివారం ఏర్పరిచిన పత్రికా ఘోష్టిలో ఏర్పాడిన ఆయన 2024 ఆగస్టు 1న సుప్రీం కోర్టు ఏడుగురి న్యాయమూర్తుల ధర్మాసనం తన చారిత్రాత్మక తీర్పులో ఎస్సీ కులస్తుల అంతర్గత రిజర్వేషన్ వర్గీకరణ జారీ చేసే అధికారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చిందన్నారు. ఈ చారిత్రక తీర్పు 101 ఎస్సీ కేటగిరిలోని జాతులకు సామాజిక న్యాయం కల్పించిందన్నారు. మాదిగ సంబంధిత జాతుల 35 సంవత్సరాల అవిరాళ పోరాటానికి విజయం తెచ్చిందని తెలిపిన ఆయన సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కర్ణాటక ప్రభుత్వం అంతర్గత రిజర్వేషన్లను జారీ చేయాలని, అయితే కర ఆణకట ప్రభుత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నెలలు గడిచిన ప్రభుత్వం ఒక్క అవడుగు కూడా ముందుకు వేయలేదని గత సంవత్సరం అక్టోబర్ 16న రాష్ట్రంలోని అన్ని చోట్ల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో దళితులు రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం జరిపారని దీంతో ప్రభుత్వం అక్టోబర్ 18న మంత్రి వర్గ సభ జరిపి నిర్ణయం ప్రకటిస్తామని తెలిపిందని అనంతరం అక్టోబర్ 24కు వాయిదా వేసి చివరికి అక్టోబర్ 28కి మంత్రి వర్గ సభలో విశ్రాంత న్యాయమూర్తి కమిషన్ ఏర్పరిచి ఒక నెల గడువు ఇచ్చి నివేదిక పొందిన అనంతరం అంతర్గత రిజర్వేషన్‌ను హామీ ఇచ్చిందని అయితే నేటి వరకు ఇది ఆచరణలోకి రాలేదని మళ్లీ జస్టిస్ నాగమోహన్‌దాస్ కమిషన్‌కు అదనంగా సమయావకాశం ఇవ్వడం చూస్తే ఇది ఆచరణలోకి వచ్చేలా కనిపించడం లేదని అసలు రాష్ట్రంలో ఎస్సీల వర్గీకరణ జరిగి, దళితులకుకేటగిరిల వారిగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నది ఆందోళనకరంగా ఉందని, రాష్ట్ర వ్యాప్తంగా ఉగ్రపోరాటం ఒక్కటే మ ఆర్గం ఉందని హెచ్చరించారు. పత్రికా ఘోష్టిలో రాష్ట్ర కార్యదర్శి ఎ.ఈశ్వరప్ప, జిల్లా అధ్యక్షులు సి.సోమశేఖర్, నాయకులు రామన్న, హెచ్.తిప్పేస్వామి తదితర పతాధికారులు పాల్గొన్నారు.

# పెద్ద తిమ్మప్ప స్వామి ఆలయ పునరుద్ధీరణకు రూ.కోటి మంజూరు..

మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ప్రభుత్వ విప్ కాలవ


ప్రభుత్వ విప్ ఫైల్ ఫోటో

రాయదుర్గం, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త:
రాయదుర్గం మండలంలోని డి.కొండాపురంలోని పెద్ద తిమ్మప్ప స్వామి ఆలయ పునరుద్ధిరణ కోసం సర్వశ్రేయానిధి నుండి రూ.కోటి మంజూరు చేస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి మేరకు నిధులు మంజూరు చేస్తున్నట్లు కాలవకు రాసిన ప్రత్యేక ఉత్తరంలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలియజేశారు. నిధుల విడుదల పై శనివారం ఆ శాఖ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. పాలనా పమైన ఆమోదంతో తదుపరి చర్యలు తీసుకొని పనులు జరిగేలా చూడాలని మంత్రి సూచించారు. తన వినతి మేరకు నిధులు మంజూరు చేసిన మంత్రికు కాలవ కృతజ్ఞతలు తెలియజేశారు. కొండాపురంతో పాటు కణేకల్లు మండంలో కూడా ఈ ఆలయానికి భక్తులు వస్తూంటారు. వారు ఆలయ అభివృద్ధికి సహకరించాలని కాలవ శ్రీనివాసులును కోరడంతో ఆయన మంత్రి ఆనం దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్ళి నిధులు మంజూరుకు కృషి చేశారు. మొత్తం కోటి 25లక్షల వ్యయంతో నిర్మితం కానున్న కొండాపురం తిమ్మప్ప ఆలయానికి ప్రభుత్వం ఇచ్చే రూ.కోటికి తోడు భక్తులు రూ. 25లక్షలు సమకూర్చుకున్నారన్నారు.

# అవ్వ తాతలకు ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ,మాజీ ఎమ్మెల్సీ


లబ్ధిదారులకు పెన్షన్ అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త,
టీటీడీ బోర్డు మెంబర్ ,ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు ,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మడకశిర మండలం పరిధిలోని ఆర్, అనంతపురం, ఛత్రం పంచాయతీ సి,రంగాపురం, అయ్యావారిపల్లి గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ టిడిపి నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేశారు,.ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేయడంతో పెన్షన్ లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, నరేష్, సర్పంచ్, నాగరాజు, మాజీ సర్పంచ్ జైపాల్, ఎంపీడీవో సోనుబాయ్, సచివాలయ సిబ్బంది టిడిపి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# సామాజిక పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే


పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త
రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పథకం కింద పంపిణీ చేస్తున్న సామాజిక పెన్షన్లను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం శనివారం పంపిణీ చేశారు. పెంచిన పెన్షన్లు సక్రమంగా అందుతున్నాయా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా 36,243 మంది లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒకేసారి పెన్షన్లు పెంచి అందచేస్తుండడంతో లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వు కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుమ్మనూరు నారాయణస్వామి, పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, నాయకులు తలారి మస్తానప్ప, ఆమ్లెట్ మస్తాన్‌యాదవ్, వ్యాయవాది కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ అంజి, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# పెన్నహోబిల క్షేత్రంలో మహిళ మెడలోని బంగారు గొలుసు లాక్కెళ్ళిన దొంగలు

ఆలయం కింది వైపున నిలుచుని ఉండగా స్కూటీలో వచ్చిన ఇద్దరు దొంగలు

ఉరవకొండ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త
ఉరవకొండ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలంలో వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామానికి చెందిన అరుణ అనే మహిళ మెడలోని బంగారు గొలుసులు దొంగలు లాక్కెళ్ళారు. శనివారం పెనుహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో తెలిసినవారి పిల్లవాడి కేశఖండన కార్యక్రమానికి ఆమె వచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలోని రాత్రి దాదాపు 8 గంటల సమయంలో తోటి మహిళలతో కలిసి ఆలయం కింది వైపున (ఆమిదాలకు వెళ్లే రోడ్డు వద్ద) నిల్చుని ఉండగా బ్లాక్ కలర్ ఎలక్ట్రానిక్ స్కూటీ లో వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఆమె మెడలోని తాళిబొట్టు బంగారు గొలుసు లాక్కొని వెళ్లిపోయారు. స్కూటీలో వచ్చిన ఇద్దరు దొంగల వయస్సు దాదాపు 40 సంవత్సరాలు ఉంటుందని ఇద్దరికీ గడ్డం ఉందని ఇద్దరూ కూడా పంచతో ఉన్నారని బాధితురాలు చెబుతోంది. బలవంతంగా లాక్కొని వెళ్లిన గొలుసు విలువ దాదాపు 2 లక్షల రూపాయల వరకు ఉంటుందని బాధితురాలు ద్వారా తెలుస్తోంది.

# వేతన ఆదాయపు చెల్లింపు దారులకు ఊరట - ఆపస్ నేతలు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త
నేడు పార్లమెంట్‌లో కేంద్ర, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన ఆర్థిక బడ్జెట్‌లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి వేతనం మీద మాత్రమే ఆధారపడి ఆదాయపు పన్ను చెల్లిస్తున్న మధ్య తరగతి ఉద్యోగులకు స్టాండర్డ్ డిడక్షన్ 75 వేలను కొనసాగిస్తూ 12 లక్షలలోపు ఆదాయం ఉ న్నవారికి అదనంగా 60వేలు ఆదాయపు పన్ను మినహాయింపు కల్పించడం ద్వారా 12,75,000లోపు వార్షిక ఆదాయం ఉన్న వారిఇక ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు కల్పించడం, సీనియర్ సిటీజన్లకు అదనంగా ఆదాయపు పన్ను మినహాయింపు 50వేల నుంచి లక్ష రూపాయలకు పెంచడం పట్ల ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి,సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ఒకటవ తేదిన వేతనంలా పింఛన్ ఇస్తున్నారు

- ఎమ్మెల్యే పరిటాల సునీతతో లబ్దిదారుల ఆనందం
- స్వయంగా ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందించిన సునీత


పింఛన్లను పంపిణీ చేస్తున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఇతరులు

రామగిరి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త
ఒకటవ తేదిన ఉదయాన్నే తమకు వేతనంలా ఇంటికి వచ్చి పింఛన్ అందిస్తున్నారని, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో లబ్ధిదారులు తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. రామగిరి మండలం నసనకోట పంచాయితీ ముత్యాలంపల్లి గ్రామంలో ఆమె ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లు పంపినీ చేశారు. ఉదయాన్నే గ్రామానికి వెళ్లి పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. సచివాలయ సిబ్బంది, ఇతర అధికారులతో క లిసి ఆమె ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను పలకరిస్తూ పింఛన్లు పంపిణీ చేశారు. దివ్యాంగులు, మంచానికే పరిమితమైన వారు తమ సమస్యల్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. పింఛన్ నెల నెలా ఇంటి వద్దకే తెస్తున్నారా అని ఆరా తీశారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి
నూతన ఆసుపత్రి భవనాన్ని త్వరితగతిన పూర్తిచేయాలి..
అధికారులకు ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశం


ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్లు అందజేస్తున్న సేవలను రోగులకు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే రాజు ,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త,
వైద్యం కోసం వచ్చిన రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని మడకశిర ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిని మడకశిర శాసనసభ్యులు ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశించారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. మడకశిర ప్రభుత్వ ఆసుపత్రిని ఎం.ఎస్.రాజు, తిప్పేస్వామి శనివారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను ఎం.ఎస్.రాజు, తిప్పేస్వామి పరిశీలించారు. అధికారులను పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నూతన ఆసుపత్రి భవనాన్ని త్వరితగతిన అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న రోగులను ఎం.ఎస్.రాజు, తిప్పేస్వామి ఆప్యాయంగా పలకరించారు. వారికి అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా? సకాలంలో వైద్య సేవలు అందుతున్నాయా? అంటూ రోగులను అడిగి తెలుసుకున్నారు. పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, దీనికి అనుగుణంగా సిబ్బంది కట్టుబడి పనిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల తయారీ కేంద్రం తనిఖీ

జిల్లా వ్యవసాయ అధికారి యు.ఉమామహేశ్వరమ్మ


ఎరువుల స్టాక్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

శింగనమల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త
మండల పరిధిలోని పి.బండమీదపల్లి గ్రామంలోగల స్వర్ణభూమి ఫెర్టిలైజర్ ఎరువుల తయారీ కేంద్రాన్ని శనివారం జిల్లా వ్యవసాయ అధికారిణి యు.ఉమామహేశ్వరమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె లైసెన్స్, రా మెటీరియల్, రికార్డులు, సేల్స్ రిజిస్ట్రార్, ల్యాబ్ రిజిస్ట్రార్, ల్యాబ్‌ను తయారీ మిషనరీ, గోడౌన్‌ను తనిఖీ చేశారు. అనంతరం నిర్వాహకులతో మాట్లాడుతూ.. ఎరువుల తయారీకి సంబంధించి ప్రతి నెల స్టాక్ రిపోర్టు ఉన్నతాధికారులకు పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఓ బాలానాయక్, మండల వ్యవసాయ అధికారి ఎస్.అన్వేష్‌కుమార్ పాల్గొన్నారు.


నిర్వాహకులతో వివరాలను తెలుసుకుంటున్న జిల్లా వ్యవసాయ అధికారి

# శింగనమలలో సామాజిక పింఛన్ల పంపిణీ


పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

శింగనమల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త
మండల కేంద్రంలో శనివారం తెలుగు యువత మాజీ కార్యదర్శి మాసుల్ చంద్రమోహన్ ఆధ్వర్యంలో సామాజిక పింఛన్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది జయశ్రీ, తెలుగుదేశం పార్టీ నాయకులు జడేజా, బెస్త పాపన్న, బెస్త శంకర, మాసుల్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# బళ్లారిలో ఘనంగా మడివాళ మాశదేవరు జయంతి

బళ్లారి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త
రజకుల ఆరాధ్య దైవంగా భావించే మడివాళ మాశదేవరు తన వచనాల ద్వారా సమాజంలో శాంతిని స్థాపించి ప్రజల్లో సమైక్యతా భావం నెలకొల్పిన మహా శరణుల్లో ఒకరని ప్రజల్లో భక్తి భావం, ఆద్యాత్మిక సంస్కృతిని చాటి చెప్పిన మహాపురుషుడని, బెళగావి జిల్లా జంజరవాడ శ్రీమాచిదేవ యోగ మందిర ట్రస్ట్ స్వామిజి బసవరాజేంద్ర తెలిపారు. జిల్లా యంత్రాంగం, జిల్లా పంచాయితీ, కన్నడ సంస్కృతి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక జోలగళాసి దొడ్డన గౌడ మడివాళ మాశదేవరు జయంతి కార్యక్రమంలో విశేష ఉపన్యాయం చేస్తూ ప్రసంగించారు. మాసిదేవరు సమాజంలోని శ్రేష్ట వచనకారుల్లో ఒకరు. అందరికీ సమానవాట, సమాన జీవనం ఉండాలని సమాజానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. కీ.శ.1120లో కర్ణాటక జిల్లాలోని బీజాపుర్ జిల్లా సింధగి దేవర హిప్పరిగిలో మాశదేవరు జన్మించారు. శివశరుగుళ సాన్నిద్యంలో ఉంటూ నిష్ఠతో వారి సేవలో ఉండి వారి మైల వస్త్రాలను ఉతికి వారికి అందజేసే వృత్తిలో ఉంటూ ఆధ్యాత్మికంగా పునీతుడయ్యారని విమర్శించారు. 12వ శతాబ్దంలో బసవన్న సమకాలిన శరణుల్లో మడివాళ మాచిదేవరు ఒకరని చెప్పారు. మడివాళ సమాజం ప్రజల్లో నేటికీ విశాల మనోభావం కలిగిన వారు ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో కన్నడ సంస్కృతిక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నాగరాజు, జిల్లా మడివాడళ సంఘం అధ్యక్షులు ఎన్.ధనుంజయ హమాల్‌తోపాటు సమాజం నాయకులు, సార్వజనికులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎం.నాగభూషణ, బాపుర బృందంచే వచన గీతాల గానాలాపన జరిగింది. దీనికి ముందు నగరంలో మాచిదేవ చిత్రపటాన్ని వాహనంలో ఉంచి పుష్పాంజలి సమర్పించి వివిధ సంస్కృతిక కళాకారులతో డోలు వాయిద్యాలతో నగరంలోని ప్రముఖ రోడ్లపై ఊరేగింపు ప్రదర్శన చేశారు. స్థానిక మహానగర పాలికె మేయర్ ఉల్లంగి నంగేష్ ఊరేగింపుకు శ్రీకారం చుట్టారు.


మాచిదేవ జయంతి సందర్భంగా చిత్రపటాన్ని నగర వీధుల్లో మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకెళ్తున్న దృశ్యం